నియోజకవర్గంలో టూరిజం అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

నియోజకవర్గంలోని టూరిజం అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఆయన బుధవారం విజయవాడలో ఎపిటిడిసి ప్రాజెక్ట్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ యం.శేషగిరిని కలిశారు. అనంతరం ఆయనతో చర్చించి ఎంఎల్ఎ మాట్లాడుతూ రాబోయే సంక్రాంతి సందర్భంగా ఆత్రేయపురంలో జాతీయస్థాయి బోట్‌ఫెస్టివల్ నిర్వహణకు అనుమతులు మంజూరు చేయాలని ఎంఎల్ఎ ఆయనను కోరారు. జాతీయ స్థాయిలో పడవల పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఎల్ఎ వెల్లడించారు. అందుబాటులోకి వచ్చే నిధులు, ఏర్పాటు విధానాలు, టూరిజం అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు అందించాలని సూచించారు. నియోజకవర్గంలో లొల్లలాకులు, వాడపల్లి రివర్ ఫ్రంట్ రిసార్ట్స్, వాడపల్లి, మందపల్లి, పలివెల, ర్యాలి వంటి ఆలయాలను కలుపుతూ టెంపుల్ టూరిజం అభివద్ధి చర్యలను చేపట్టాలన్నారు.

ఉసురు తీస్తున్న ముసురు

వాతావరణ మార్పులతో ఆందోళన

వరిని సోకుతున్న మానుపండు తెగులు

ప్రజాశక్తి - రాజోలు

ఎడతెరిపిలేని వర్షాలతో జిల్లాలోని వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోని సార్వా వరి వివిధ దశలో ఉండగా పొట్ట, ఈనిక, పాలుపోసుకునే దశలో ఉండగా భారీ వర్షాల కారణంగా గింజ గట్టి పడేదశలో ఉన్న పైరుపై మానుపండు తెగులు ఆశించే ప్రమాదముందని, ఈనిక దశలో ఉన్న పైరుపై వర్షం కారణంగా పుప్పొడి రాలిపోయి గింజలు టప్పలుగా మారి పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదముందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని 22 మండలాల పరిధిలో సుమా రు1.56 లక్షల ఎకరాల్లో సార్వా వరి సాగుచేశారు. సీజన్ ప్రారంభంలో సక్రమంగా సాగునీరందరక ఇబ్బందులు పడ్డ రైతులకు పెట్టుబడి సమయంలో ప్రభుత్వం అన్నదాత సుఖీభవ నిధులు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమచేయకపోవడంతో వడ్డీ వ్యాపారులను ఆశ్రయించాల్సివచ్చింది.

ఎరువులు సక్రమంగా లభించక బ్లాక్ మార్కెట్‌లో కొనాల్సి వచ్చింది. ముందుగా నాట్లు వేసిన అలామురు, రామచంద్రపురం, కొత్తపేట తదితర ప్రాంతాల్లో ఇప్పటికే మాసూళ్ల దశలో ఉండగా వర్షాలతో ఇబ్బందులు పడుతున్నారు. మిగిలిన ప్రాంతాల్లో కొన్నిచోట్ల వరి పొట్ట దశ, ఈనిక, గింజలు పాలుపోసుకునే దశలో ఉన్నాయి. పొట్టదశలో ఉన్న పైరుకు వర్షం మంచిదే అయినప్పటికీ ఈనిక, పాలుపోసుకునే దశలో ఉన్న పైరుకు నష్టమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈనిక దశలో వర్షం పడితే పుప్పొడి రాలిపోయి గింజలు తప్పలుగా మారి ధాన్యం దిగుబడి తగ్గిపోతుందంటున్నారు. గింజలు పాలుపోసుకునే దశలో వర్షం కారణంగా మానుపండు తెగులు ఆశిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వాతావరణ మార్పులతో రైతులు ఆందోళన..

ఈనిక దశ(పొట్ట) దశలో ఉన్న వరిచేలు

రైతులు ఎన్నో కష్ట, నష్టాలకు ఓర్చి వరి సన్న రకాలైన పంటలు ప్రస్తుతం చివరి దశకు వచ్చింది. పంట పురుగులతో వరి దోమపోటుకు గురవడంతో రైతులు నష్టపోతుండగా మరోవైపు అకాల వర్షాలు కురవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పురుగుల బెడద, వివిధ పురుగులు ఆశించి పంటను దెబ్బ తీస్తున్నాయి. మరో వైపు అకాల వర్షాలకు పొలాలు నేలకొరిగి పంటకు నష్టం వాటిల్లడంతో సమస్య ఎదురవుతున్నాయి. ఇది దిగుబడి తగ్గించడమే కాకుండా రైతులకు ఆర్థిక పరిస్థితి దెబ్బతీస్తుంది. వాతా వరణ మార్పులతోనే వరికి దోమపోటు వస్తుందని కొందరు రైతులు వాపోతున్నారు. ఖరీఫ్ మొదట్లో ఆశించిన మేర వర్షాలు రాలేదు. ఆ తర్వాత కురిసిన వర్షాలతో రైతులు వరి నాట్లు వేశారు. వరి నాట్లు వేసినప్పటినుంచి కంటికి రెప్పలా కాపాడుకుంటారు. ఏ మడిలో చూసిన గుంపులు గుంపులుగా తెల్లబడి వరి కనిపిస్తుంది. పంటకు దోమపోటుతో రైతులు ఆవేదన చెందుతున్నారు. పది రోజులుగా ఎరువుల షాపు వద్దకు వెళ్లి వివిధ రకాల దోమపోటు మందులు కొనుగోలు చేసి వరిపై రోజు తప్పించి రోజు స్ప్రే చేసినా కూడా ఫలితం లేకుండా పోతుందని, దోమకాటు మందులకే ఒక ఎకరానికి రూ.5వేల నుంచి రూ.10వేల పెట్టుబడి భారం అధికంగా అవుతుందని రైతులు దిగులు చెందుతున్నారు. వాతా వరణ మార్పులతో వరి పంటపై దోమపోటు అధిక ఉందని రైతులు అంటున్నారు. రైతులు ఆందోళన చెందుతున్నా వ్యవసాయ అధికారులు మాత్రం క్షేత్రస్థాయిలో పర్యటించి కనీసం అవాహన కల్పించడం లేదని రైతులు వాపోతున్నారు.

సమ్మె జయప్రదానికి సిఐటియు పిలుపు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఉద్యోగ, కార్మిక సమస్యలు పరిష్కారం కోరుతూ నవంబర్ 3న జరిగే రాష్ట్ర వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపు నిచ్చారు. నగర పంచాయతీ మున్సిపల్ కార్మిక సంఘాల అనుబంధ సంఘం సిఐటియు కార్యదర్శి నిమ్మకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం నగర పంచాయతీ కార్యాలయం కమిషనర్ ఛాంబర్ నందు రవివర్మకుసమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ విధానంలో పని చేస్తూ ప్రమాదవశాత్తు మరణిం చిన కుటుంబాలకు ఉపాధి కల్పించాలని, 12వ పిఆర్‌సి కమిషన్‌ను వెంటనే నియమించాలని, మధ్యం తర భృతి 30 శాతం ప్రకటించాలని, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని కార్మికులందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేసి, ఇంటి ని ర్మాణానికి రుణాలు మంజూరు చేయాలనే ప్రధాన డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని కోరారు. నోటీసు అందజేసిన వారిలో వనచర్ల విజయకుమార్, ఎం.శ్రీనివాసరావు, బుంగా కుమారస్వామి, పలివెల రాంబాబు, కాకి రాంబాబు, దొండపాటి సతీష్, లక్ష్మణ్, రేవు వెంకట లక్ష్మి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సమ్మె నోటీసు అందజేస్తున్న సిఐటియు నాయకులు

స్వచ్ఛాంధ్రపై మున్సిపల్ కౌన్సిలర్లకు శిక్షణ

ప్రజాశక్తి - రామచంద్రాపురం

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లకు స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంపై బుధవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి కమిషనర్ రాజు హాజరయ్యారు. జిల్లా కోఆర్డినేటర్ పి.రాము, విజయవాడ నుంచి వచ్చిన ప్రోగ్రాం మేనేజర్ జి.తిరుమల కుమార్, స్వచ్ఛాంధ్ర రిసోర్స్ పర్సన్ టి. స్మిత భాను తదితరులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ద్రవ, ఘన వ్యర్థాలను ఉపయోగించే విధా నాలను వివరించారు. చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన జాగ్రత్తల ను ఆయా సచి వాలయాలు పరిధిలో పరిశుభ్రతపై ప్రజల్లో కలిగించాల్సిన అవగాహన తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఇ శ్రీకాంత్, విప్ వాడ్రేవు సాయి ప్రసాద్, వైస్ ఛైర్మన్ కొలమూరి శివాజీ, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

త్వరలో అన్నక్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేటలో త్వరలో అన్నక్యాంటీన్ ప్రారంభం కాబోతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెం టనే అన్నక్యాంటీన్‌లను ప్రధాన పట్టణ కేంద్రాల్లో ప్రారంభించారు. అన్న క్యాంటీన్ అవసరాన్ని గుర్తించిన కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు చొరవ తీసుకుని కొత్తపేటలో ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టారు. స్థల సేకరణ చేపట్టి నిధులు మంజూరుకు కృషి చేశారు. ఆయన కృషి ఫలితంగా కొత్తపేటలో త్వరలో అన్న క్యాంటీన్ ప్రారంభం కాబోతోంది. ఇటీవల ఎంఎల్ఎ బండారు సత్యా నందరావు అన్నక్యాంటీన్ పనులను పరిశీలించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులో తీసుకురావాల్సిందిగా కాంట్రాక్టర్‌కు ఆదేశాలిచ్చారు. కొత్తపేటలో ఇటు ప్రభుత్వ ఆసుపత్రికి, సబ్ రిజిస్టర్ ఆఫీస్‌కు, పూర్వపు తహశీల్దార్ ఆఫీస్ దగ్గరగా, రైతు బజార్ పక్కన బస్టాండ్ సెంటర్ వద్ద అన్న క్యాంటీన్ నిర్మిస్తున్నారు. వివిధ పనులపై మండల కేంద్రం కొత్తపేట వచ్చే ప్రజలకు భోజన సమయంలో ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ సిద్ధమవుతోంది. త్వరలో అన్నక్యాంటీన్‌ను ఎంఎల్ఎ సత్యా నందరావు ప్రజలకు అందుబాటులోకి తీసుకురా బోతు న్నారు.

నిర్మాణంలో ఉన్న అన్నక్యాంటీన్ భవనం

వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని చేపట్టాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ వాసుల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ నిర్మాణాన్ని చేపట్టి అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా అధికారులను ఆదేశించామని ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యుడు దాట్ల సుబ్బరాజు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక పోలమ్మ చెరువు రక్షిత మంచినీటి సరఫరా ట్యాంక్ చుట్టూ నిర్మించనున్న వాకింగ్‌ట్రాక్ నిర్మాణ స్థలాన్ని బుధవారం ఎంఎల్ఎ సుబ్బరాజు పరిశీలించారు. నగర పంచాయతీ కార్యాలయానికి అనుకుని కాంపౌండ్ వాల్‌తో పాటు రోడ్డు నిర్మాణం చేపట్టనున్న ప్రదేశాన్ని అధికారులలో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షిత మంచినీటి ట్యాంకు చుట్టూ కాంపౌండ్ వాల్ మరియు వాకింగ్ ట్రాక్ పనులను త్వరితగతిన చేపట్టి ,ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా ఆదేశాల జారీ చేశామని తెలిపారు. ఆయన వెంట నగర పంచాయతి కమిషనర్ రవి వర్మ, ఎఇ కె.శ్రీనివాస్, దాట్ల పథ్విరాజ్, గుత్తుల సాయి, ములపర్తి బాలకృష్ణ, వీళ్లా వీర స్వామినాయుడు,కాశి లాజర్ తదితరులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో వాకింగ్ ట్రాక్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

బాధ్యతలు చేపట్టిన రామకృష్ణ

డిప్యూటీ ఎంపిడిఒగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఉప్పలగుప్తం డిప్యూటీ ఎంపిడిఒగా ఎస్.రామకృష్ణ బుధవారం స్వీకరించారు. ఆయన ఇప్పటివరకు కె.గంగవరం మండలం కోట గ్రామ పంచాయితీ గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ ఉద్యోగోన్నతిపై ఇక్కడ డిప్యూటీ ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ డి.కృష్ణను డిప్యూటీ ఎంపిడిఒ రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన ఆయనను కార్యాలయ పరిపాలన అధికారి భూపతిరాజు తులసి కృష్ణ, కార్యాలయ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు.

కొనసాగుతున్న భారీ వర్షాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

అల్పపీడనం ప్రభావంతో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు బుధవారం కొనసాగాయి. ఉదయం నుంచి రాత్రి వరకు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురవడంతో జనజీవనం స్తంభించింది. ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాలు వల్ల పలుమార్లు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నేడు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది.

కార్టూ'నిజం'

కూనవరంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణలో వైసిపి శ్రేణులు

వైసిపి కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

కూనవరం, కిత్తనచెరువు గ్రామాలలో బుధవారం వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపద రావు మాట్లాడుతూ ప్రజా వైద్యం ప్రజల హక్కు అని, ప్రజా నిధులతో నిర్మించిన భవనాలు ఆసుపత్రులు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో కొనసాగాలని, ప్రయివేటీకరణను అడ్డుకుంటామన్నారు. ఎంతో సదుద్దేశంతో అప్పటి సిఎం వైఎస్.జగన్ ప్రభు త్వ మెడికల్ కాలేజీలు స్థాపిస్తే ప్రస్తు కూటమి ప్రభుత్వం వాటిని ప్రయివేటీకరణ చేయడం దుర్మార్గమైన చర్యన్నారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, సర్పంచ్, వైసిపి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు జొన్నాడ శ్రీదుర్గ, ఎంపిటిసి సభ్యురాలు కాట్రు ధనలక్ష్మి, వైసిపి నేతలు గెడ్డం కిరణ్ కుమార్, ఆకుల చిన్ని, సలాది సతీష్, ఊటాల రామాంజనేయులు, ఆకుల బాలాజీ, కుంచే స్వామి, కాట్రు కృష్ణ, నల్లా నాయుడు, జొన్నాడ చిన్ని, బడుగు జ్యోతి బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు

ప్రజాశక్తి - రామచంద్రపురం

నియోజకవర్గంలో ఉత్తమ సేవలందించిన వారికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ బుధ వారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అవార్డులు ప్రదానం చేశారు. నియో జకవర్గంలో మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం, సత్యం ఫౌండేషన్ పేరుతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో ఆయన పుట్టిన రోజును పురస్కరిం చుకొని ఈ అవార్డులను ప్రదానం చేశారు. అవార్డు గ్రహీతలు మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా కాకర్లపూడి నరసరాజు, వెల్ల కామెర్ల మం దును ప్రజలకు అందిస్తూ సేవలు అందిస్తున్న గుండుభోగుల లక్ష్మణరావు, పేదలకు ట్రస్టు ద్వారా సేవలందిస్తున్న జనసేన పార్టీ ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, రేవతి సైన్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొప్పిశెట్టి శ్రీకృష్ణ సాయి, అంగవైకల్యాన్ని అధి గమించి మెగా డిఎస్‌సిలో ఉపాధ్యాయునిగా ఎన్నికైన కసిరెడ్డి సత్తి బాబును, ఆయనకు సోదరుడు సురేష్‌ను అవార్డులు, జ్ఞాపికలు, దుశ్శాలువాతో మంత్రి సుభాష్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రామచంద్రపురం వ్యవసాయ మార్కెట్ ఛైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, నియోజక వర్గంలోని కూటమి పార్టీ నాయకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అవార్డులను అందజేస్తున్న మంత్రి సుభాష్

మొక్కలు నాటి సంరక్షించాలి

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని మనం సంరక్షించుకోవాలని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం పట్టణంలో వాసంశెట్టి సత్యం పుట్టినరోజు సందర్భంగా స్థానిక పసలపూడి జంక్షన్ నుంచి విఎస్ఎం కళాశాల వరకు మొక్కలు నాటే కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ 70 వసంతాల పుట్టినరోజు వేడుక సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఆయనకు 70 సంవత్స రాల సందర్భంగా 70 మొక్కలు నాటారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ అక్కల రిశ్వంత్‌రాయ్, మున్సిపల్ కమిషనర్ రాజు, డిఇ శ్రీకాంత్, ఎఇ సునీల్, ఎస్‌కెపిపి ట్రస్ట్ ఛైర్మన్ సలాది నాయుడు మాస్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉండవిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

అనాతవరం పిఎం శ్రీ పాఠశాలలో తనిఖీ చేస్తున్న సమగ్ర శిక్ష ఎపిఒ మమ్మీ

మిడ్డే మీల్స్‌లో విద్యార్థుల హాజరు పెంచాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని డిప్యూటీ కలెక్టర్ మరియు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జి.మమ్మీ అన్నారు. మండలంలోని అనాతవరం పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు పని తీరును తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా విద్యార్థుల హాజరు 83 శాతం నమోదు కాగా, మిడ్ డే మీల్స్ తీసుకునే వారి హాజరు కేవలం 69 శాతం ఉండటం గుర్తించారు. మిడ్ డే మీల్స్ తీసుకునే వారి సంఖ్యను 100 శాతం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇంప్లిమెంటింగ్ ఏజెన్సీ మరియు ప్రధానోపాధ్యాయిని ఆదేశించారు. అనంతరం పదో తరగతి విద్యార్థుల ఎఫ్ఎ-2 అసెస్మెంట్ బుక్ లెట్ నుంచి గణితానికి సంబంధించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి, సమాధానాలు రాబట్టారు. అనంతరం పిఎం శ్రీ నిధులు ద్వారా చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా పరిశీలించారు. ల్యాబ్ ను సందర్శించి ఒకేషనల్ ఇన్‌స్ట్రక్టర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఎంఒ బివి.సుబ్రమణ్యం, మండల విద్యాశాఖాధికారి ఆర్.ఉదయ్ భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని కె.రాధ, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ లు మరియు అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్ కార్డ్ ఉన్నవారికి ఇకెవైసి తప్పనిసరి

ప్రజాశక్తి - మామిడికుదురు

జాబ్‌కార్డు పొందిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని ఎపిఒ ఆర్.రమేష్‌బాబు తెలిపారు. నగరం పంచాయతీ వద్ద సర్పంచ్ జాలెం రమణకుమారి అధ్యక్షతన బుధవారం ఉపాధి హామీ పనులు గుర్తింపు గ్రామ సభ జరిగింది ఈ ఏడాది 7,500 పని దినాలకుగాను ఇంత వరకు 5,706 పని దినాలు కల్పించామని అన్నారు. గ్రామములో మొత్తము 318 జాబు కార్డులు ఉండగా వాటిలో 130 మంది మాత్రమే యాక్టివ్‌గా ఉన్నారన్నారు. గ్రామంలో 35 పనులు గుర్తించామని అన్నారు ఈ సమావేశంలో ఉపసర్పంచ్ అన్వర్ తాహిర్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శి కోనపరెడ్డి సురేష్ కుమార్, జెఇ ఇ.సునీత, టిఎ జవ్వాది సురేష్ కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ జాలం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభలో ప్రసంగిస్తున్న ఎపిఒ రమేష్‌బాబు

భద్రతా ఏర్పాట్లపై ఎస్‌పి సమీక్ష

ప్రజాశక్తి - అమలాపురం

కార్తీక మాసం సందర్భంగా జిల్లాలోని ప్రముఖ ఆలయాలు, నదీ తీరాలు, కార్తీక వన భోజన ప్రదేశాల వద్ద యాత్రికుల రద్దీని దష్టిలో ఉంచుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఎస్‌పి రాహుల్ మీనా పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయం నందు బుధవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో, జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు. కార్తీక సోమవారాలు, పౌర్ణమి రోజున ముఖ్యంగా శివాలయాలు, నదీ స్నాన ఘట్టాల వద్దకు యాత్రికులు అధిక సంఖ్యలో వస్తారన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. పార్కింగ్ స్థలాలను ముందే గుర్తించి, వాటి గురించి యాత్రికులకు తెలియజేయాలని ఎస్‌పి అన్నారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని షీ టీమ్స్ నిఘా పెంచాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్‌పి ఎవి ఆర్‌పిబి.ప్రసాద్, డిఎస్‌పి టిఎస్ ఆర్‌కె.ప్రసాద్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ప్రశాంత్ కుమార్, వీరబాబు పోలీసు ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌పి రాహుల్ మీనా

అల్లవరం పిఎస్‌ను తనిఖీచేసిన ఎస్‌పి

అల్లవరం: క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ అల్లవరం పోలీస్‌స్టేషన్‌ను ఎస్‌పి రాహుల్ మీనా బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో రికార్డులను ఆయన పరిశీలించారు. శాంతి భద్రతల విషయంలో రాజీపడేది లేదని, సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని ఎస్‌పి రాహుల్ మీనా సిబ్బందికి తెలిపారు.

రహదారి నిబంధనలు పాటించాలి

వాహనాలను తనిఖీచేస్తున్న రాజోలు ఎస్ఐ బి.రాజేష్‌కుమార్

ప్రజాశక్తి -రాజోలు

వాహనదారులు రహదారి భద్రతా నియమాలు పాటించాలని ఎస్ఐ బి.రాజేష్‌కమార్ అన్నారున. రాజోలు మండలంలో జాతీయ రహదారి 216లో వాహనాల తనిఖీలో భాగంగా ఆయన బుధవారం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠినతరంగా ఉన్నాయని అన్నారు. మహిళలకు వాహనాలు ఇస్తే వారిపై చర్యలు ఉంటాయని అన్నారు. అనంతరం వాహనాలను తనిఖీలు చేశారు. బయటకు వచ్చినపుడు రికార్డులు తప్పకుండా వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రజల ముంగిటకే వైద్య సేవలం దించాలని లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ వైద్యసేవలు సద్వినియోగం చేసు కోవాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బి.అప్పారావు సూచించారు. మాచవరం సచివా లయంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. అంబా జీపేట వైద్యాధికారి కెవిఎన్.శ్రీనివాస్ పలువురికి వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. ప్రభుత్వం ఆదేశాల ప్రకారం 70 సంవత్సరాలు పైబడిన వారం దరికీ వారి ఆధార్ కార్డును బట్టి ఎబిహెచ్ఎ ఐడి కార్డులు అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పిహెచ్‌సి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మాచవరం లో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యసేవలు

జిఎన్ఎం కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

స్థానిక అంబికపల్లి అగ్రహారంలో గల శ్రీ రాజరత్న కిట్స్ కళాశాలలో జిఎన్ఎమ్ కోర్సులకు అను మతులు లభించాయని కిట్స్ కళాశాల డైరెక్టర్ ఎం.పవన్, ఎఒ రవిధర్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సులకు ఇంటర్ చదువుకున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని, నియోజ కవర్గంలో అన్ని గ్రామాల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 25వ తేదీ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

అథ్లెటిక్స్‌లో గొల్లవిల్లి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-19 అథ్లెటిక్స్ పోటీల్లో గొల్లవిల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థినిలు తమ ప్రతిభను చూపారు. పాఠశాలలో 9,10 తరగతులు చదువుతున్న పండు దివ్యలేఖన, గాలిదేవర యశస్విని, పాలకొల్లు హాని, సిహెచ్.దేవి, బి.సౌభాగ్య, సిహెచ్.నందిని మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఉమ్మడి జిల్లాల అథ్లెటిక్స్ పోటీలకు కోచ్‌గా పీడీ డి.సరస్వతి వ్యవహ రించనున్నారు. ఎంపికైన విద్యార్థినులు ఏలూరు జిల్లా పెదవేగిలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పాల్గొననున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థినులను బుధవారం హెచ్ఎం జి.కనకదుర్గ, వాలీబాల్ అసోసియేషన్ గౌరవా ధ్యక్షులు అరిగెల నానాజీ, ఎస్ఎంసి ఛైర్మన్ వాలా సత్తిబాబు, పీడీలు గొల కోటి ఫణీంద్ర కుమార్,టి.సునీత తదితరులు అభినందించారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న పది మంది అరెస్ట్

ప్రజాశక్తి - అలమూరు

మండల కేంద్రానికి చెందిన శివారు ప్రాంతంలో పేకాట శిబిరంపై పోలీస్ సిబ్బందితో దాడి చేసి పేకాడుతున్న వారిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ జి.నరేష్ బుధవారం తెలిపారు. వివరాల ఇవి.. మండలంలో వివిధ ప్రదేశాలలో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సమాచారంతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా మండల కేంద్రం శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన శిబిరంపై ముందస్తు సమాచారం మేరకు ఆకస్మిక దాడి చేసి పేకాడుతున్న పదిమందిని అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుంచి రూ.3050 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే వారిపై ఏపి గేమింగ్ యాక్ట్ పై కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

ప్రజాశక్తి-కడియం

మండలంలో కడియపులంక (బుర్రిలంక) గోకుల్ నర్సరీ సమీపంలో 216ఎ జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. హైవే పెట్రోలింగ్ అధికారులు తెలిపిన వివరాల మేరకు గాజువాక మండలం అగనంపూడికి చెందిన దాసరి కిరణ్‌కుమార్(26) విజయవాడ నుంచి విశాఖకు కారులో వెళ్తున్నాడు. బుధవారం ఉదయం కడియపులంకకు చేరుకున్నాడు. ఈ సమయంలో ఆగి ఉన్న లారీని ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో కిరణ్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. హైవే సేఫ్టీ అధికారులు క్రేన్ సహాయంతో లారీ నుంచి కారును వేరు చేసి మృతదేహాన్ని బయటకు తీశారు. దీనిపై కడియం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని చిత్రాడ ప్లే ఓవర్ బ్రిడ్జి సమీపంలోని గుర్తుతెలియని వ్యక్తి హత్య కేసును పిఠాపురం పోలీసులు చేదించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో సిఐ జి.శ్రీనివాస్ మీడియాకు వివరాలను వెల్లడించారు. ఈ నెల 8వ తేదీన చిత్రాడ ప్లైవర్ బ్రిడ్జి సమీపంలోని వాసంసెట్టి పెద్దిరాజు వ్యవసాయ భూమిలో గుర్తు తెలియని ఒక వ్యక్తి తల, శరీరంపై గాయాలతో మృతదేహం ఉన్నట్లు విఆర్ఓ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో సాంకేతిక ఆధారాలు, సిసి పుటేజీలు, సాక్షుల వాంగ్మూలాల ఆధారంగా మృతుడు తమిళనాడులోని థేని జిల్లా, మనుతు గ్రామానికి చెందిన పాండేగా గుర్తించామన్నారు. మృతుడు హనుమాన్ జంక్షన్ ప్రాంతంలో తినుబండారులు తయారు చేసే ప్యాక్టరీలో పని చేసేవాడని, అతనికి పనిలో పరిచయస్థులు అయిన తమిళనాడుకి చెందిన మడసామి, పాల్ రాజ్ ఆండోనీ, లౌర్దు పకీయం ఈ నెల 6న పూచి ధనలక్ష్మీ భర్త రామస్వామికి ఆరోగ్యం బాగా లేనందున అతననిని చూడటానికి పట్టణంలోని జగ్గయ్య చెరువు కాలానీకి వచ్చారు. ఈ సందర్భంగా ధనలక్ష్మీతో పాండే అసభ్యంగా ప్రవర్తించడంతో 7వ తేదీ ప్లేఓవర్ బ్రిడ్జి సమీపంలోని పంట పొలాలలో మడసామి, పాల్ రాజ్ ఆండోనీ, లౌర్దు పకీయం, ధనలక్ష్మి, ఆటో డ్రైవర్ దాగంటి గణేష్ కలిసి పాండేను రాయితో తలపై కొట్టి హత్య చేశారు. నిందితులను ఉప్పాడ కొత్తపల్లి గ్రామ శివారులో అరెస్టు చేసి, ఆటోను, నిందితుల ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు ఈ సమావేశంలో ఎస్ఐలు మణికుమార్, జాన్ భాషా, రామకృష్ణ, వెంకటేష్, క్రైం సిబ్బంది పాల్గొన్నారు.

వెండి వస్తువుల అప్పగింత

ప్రజాశక్తి - సామర్లకోట

పోగొట్టుకున్న వెండి వస్తువులను సామర్లకోట పోలీసులు తిరిగి సేకరించి పోగొట్టుకున్న వారికి బుధవారం అప్పగించారు. ఈ సందర్భంగా సిఐ ఎ.కృష్ణభగవాన్ మాట్లాడుతూ ఏలేశ్వరం మండలం కంబాలపాలెం గ్రామంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయానికి చెందిన సుమారు ఒకటిన్నర కిలోల వెండి వస్తువులు మార్చుకునేందుకు ఆలయ కమిటీ సభ్యులు కొప్పిశెట్టి సత్తిబాబు, సొంటెపు బాలకృష్ణ కాకినాడ తీసుకెళ్లు మార్గమధ్యలో సంచి తెగిపోయి వెండి సామాన్లను పోగొట్టుకున్నారు. వారు సామర్లకోట పోలీసులను ఆశ్రయించగా హెడ్ కానిస్టేబుల్ రాజు, కానిస్టేబుల్ నాగరాజు వాటిని మెయిన్ రోడ్‌లో కనుగొన్నట్టు చెప్పారు. సంచిపై నుంచి వాహనాలు ఎక్కడంతో ఆలయ సామాగ్రి కొంతవరకు పాడవగా వాటిని శుభ్రపరచి ఆలయ కమిటీ సభ్యులకు తిరిగి అప్పగించినట్టు చెప్పారు. పోగొట్టుకున్న స్వామివారు, అమ్మవారల వస్తువులు వెతికి అప్పగించిన పోలీసులకు ఆలయ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యాన్ ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని బుధవారం బైపాస్ రోడ్డుపై మోటారుసైకిల్ వ్యాను ఎదురె దురుగా ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందగా ఇద్దరికి తీవ్రంగా గాయలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగర పంచాయతి పరిధిలోని బైపాస్ రోడ్డు పెట్టా వారి పేట సమీపంలోని శ్మశాన వాటిక సమీపంలో బుధవారం యానాం సుభద్రనగర్‌కు చెందిన మట్టపర్తి నూకరాజు, భార్య నూకరత్నం, కుమారుడు మట్టపర్తి రామ వెంకట కష్ణ ప్రసాద్ అప్పనపల్లి గుడికి వెళ్ళి దర్శనం చేసుకుని మోటారు సైకిల్‌పై తిరిగి వస్తున్నారు. ఈ సమయంలోనగర పంచాయతీ బైపాస్ రోడ్డులోని కాశి వాని తూము సమీపంలో యానాం నుంచి అమలాపురం వైపు వెళుతున్న కోళ్ళ పారం వ్యాను వేగంగా వెళ్తూ మోటారు సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో కష్ణ ప్రసాద్(22) అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్ర గాయాలు పాలైన నూకరాజు, నూక రత్నంలను అమలాపురం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. మృత దేహాన్ని శవ పంచనామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై ఎస్ఐ జ్వాలా సాగర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గంగాలమ్మ ఆలయంలో చోరీ

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం గ్రామ శివారున ఉన్న గంగాలమ్మ ఆలయంలో 750 గ్రాముల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయం పక్కనే ఉన్న టీషాపులో రూ.10వేల నగదు చోరీకి గురైంది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు. ఘటనా స్థలాన్ని గోకవరం పోలీసులు పరిశీలించారు. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించింది.

రబీలో సన్నాలు సాగు చేయించాలి

కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ప్రజాశక్తి - అమలాపురం

రానున్న రబీ సీజన్లో నూతన వరివంగడాలను ఎగుమతికి ఉపయోగపడే సన్న రకాలను రైతులచే సాగు చేయించే విధంగా వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు రబీ సీజన్ సన్నద్ధతపై వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసారి ఉపయోగించే బొండాలు 3626 రకం లక బదులు 1232, 1239 సన్న రకాలు వినియోగించి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చాలని ఆదేశించారు. వ్యవసాయ సాగు క్షేత్రాలలో గడ్డిని డికంపోజర్ చేసి సహజ ఎరువుగా మార్చుకోవాలని రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. వ్యవసాయ సాగు క్షేత్రాలలో ఎండు గడ్డిని సేకరించే పరికరాల కొనుగోలుకు సిఎస్ఆర్ ద్వారా పండింగు సమకూర్చడం జరుగుతుందన్నారు. వరదలు సమయంలో మరియు పాడి పరిశ్రమ అభివద్ధికి పశుగ్రాసం స్ట్రాబేలర్ రూపంలో సేకరించి భద్రప రిచి ఆయా పశుగ్రాస అవసరాలను తీర్చాల న్నారు. ఎకరాకు సుమారు 50 స్ట్రావెర్ గడ్డిబండిలు వస్తాయన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే సన్న రకాలపై దృష్టి పెట్టాలని ఆయన ఆదేశించారు. రబీలో నీటి ఎద్దడిని తట్టుకునే విధంగా కొత్త వెరైటీ ప్రాంతీయ వరి వంగడాలు నాటే దిశగా ప్రణాళిక లు రూపొందించాలన్నారు. సేంద్రీయ పద్ధతులు, నానో యూరియా పద్ధతులు ఉపయోగించి రసాయన యూరియా వాడకాన్ని తగ్గించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఎరువుల శాస్త్రవేత్త లు జిల్లా వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలను నూరుశాతం పరిష్కరించాలి

అర్జీలను నూటికి నూరు శాతం నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికా రులను ఆదేశించారు. బుధవారం అమరావతి నుంచి రాష్ట్ర భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.జయలక్ష్మి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పిజిఆర్ఎస్ తదితర అంశాలపై సమీక్షించారు.

ఉపాధి కోసం వెళ్లే వారు సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదించాలి

ఉపాధి నిమిత్తం ఇతర దేశాలకు వెళ్లే ప్రతి ఒక్కరూ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకుని వారి మార్గనిర్దేశంలో వెళ్లాలని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎవరైనా ఇతర దేశాలకు వెళ్లి అక్కడ ఉద్యోగాలు పొందాలనుకుంటే వారు ఒక సరైన అనుమతులు ఉన్న ఛానెల్ ద్వారా మాత్రమే వెళ్లాలని ఆదేశించారు భారత ప్రభుత్వం ధ్రువీకరించిన రిజిస్టర్డ్ ఏజెన్సీ ద్వారా మాత్రమే వెళ్లాలన్నారు. రామచంద్రపురం మండలం రావులపాలెం గ్రామ కొత్తకాలనీకి చెందిన వాసపల్లి ప్రసాద్ కుటుంబాన్ని పోషించుకునే నిమిత్తం ఇజ్రాయిల్ దేశంలో ఉపాధి నిమిత్తం అష్డాడ్ ప్రాంతంలోని సిమెంట్ ఫ్యాక్టరీలో ఉపాధి నిమిత్తం చేరాడన్నారు. అయితే మిషిన్ శుభ్రం చేస్తూ ఉండగా ప్రసాద్ ప్రమాదవశాత్తు జారిపడి నట్లు గమనించి అక్కడ ఉన్న సిబ్బంది వెంటనే అతనికి సిపిఆర్ చేస్తుండగా మరణించాడని తెలిపారు. అయితే ఆ అయితే ఆ ఫ్యాక్టరీ వారు మృతుని యొక్క కుటుంబానికి ఫోన్‌చేయగా వారు సహాయం నిమిత్తం కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావును సంప్రదించారన్నారు. కోనసీమ వలస దారుల కేంద్రాన్ని అమలాపురంలో సంప్రదిస్తే తగు పరిష్కారం లభిస్తుందని తెలిపారన్నారు. ఆ మేరకు బాధిత కుటుంబ సభ్యులు కలెక్టర్ కార్యాలయంలో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్

సంప్రదించి వాసపల్లి ప్రసాద్ మృతదేహాన్ని భారతదేశానికి తీసుకుని వచ్చేందుకు చర్యలు చేపట్టాలని కోరారన్నారు. కేసిఎం బృందం అనుకుని కాంట్రాక్టర్లో ఉంటూ వాసపల్లి ప్రసాద్ మృతదేహాన్ని ఇండియాకు తీసుకుని రావడానికి చర్యలు చేపట్టడం దన్నారు. మృతుడి తల్లిదండ్రులు అభ్యర్థన ఇబ్బంది పడుతున్న దృష్ట్యా ఇజ్రాయెల్ కన్స్ట్రక్షన్ తెలుగు వర్కర్స్ అసోసియేషన్ తరఫున ఏర్పాటు చేసిన రూ.2లక్షల 7వేల సొమ్మును మృతుడి కుటుంబానికి అందించామన్నారు. త్వరలో మృత దేహాన్ని కూడా అందరి సహకారంతో ఇండియాకు తీసుకువస్తామని తెలిపారు. ఈ యొక్క సహాయక చర్యలలో నోడల్ అధికారి కెమాధవి, సమన్వయ అధికారి జి.రమేష్, సిబ్బంది ఎంఎం.సఫియా, సత్తిబాబు, దుర్గ పాల్గొన్నారు.

శిథిలావస్థలో కొత్తకోట ప్రభుత్వ పాఠశాల

- వర్షం వస్తే విద్యార్థులను అంగన్‌వాడీ సెంటర్ కు తరలింపు
- 10 ఏళ్లుగా పట్టించుకోని వైనం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పదేళ్లగా ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకునే నాధుడు లేకపోవడంతో వర్షం వస్తే చాలు విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. దీనికి సంబంధించిన వివరాలు పరిశీలిస్తే ఇలా ఉన్నాయి. కె.గంగవరం మండలంలోని కొత్తకోట గ్రామంలో ప్రభుత్వ పాఠశాల 10 ఏళ్లుగా శిథిలావస్థక చేరుకుంది. నాడు-నేడు కార్యక్రమంలో పాఠశాలలు అభివృద్ధి చేసినప్పటికీ ఈ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు ఎవరు సరిగా దీనిపై స్పందించకపోవడంతో ఈ పాఠశాల అభివృద్ధికి



వర్షం వస్తే విద్యార్థులు ఉండే అంగన్‌వాడీ కేంద్రం

నోచు కోలేదు. ప్రస్తుతం పాఠశాల పై స్లాబ్ అంతా పూర్తిగా పాడే వర్షం నీరు పాఠశాలలోకి కురుస్తోంది. దీంతో ఉపాధ్యాయులు చేసేదిలేక పక్కనే గల అంగన్‌వాడీ సెంటర్‌కు విద్యార్థులను తరలిస్తున్నారు. పాతకోట గ్రామంలో పాఠశాలకు రాజా కాకర్లపూడి రామచంద్రరావు స్థలాన్ని దానంగా ఇచ్చారు. 1993లో పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంఎల్‌ఎగా ఉన్న సమయంలో ఈ పాఠశాలను నిర్మించారు సుమారు 35 సంవత్సరాలుగా సేవలందించిన ఈ పాఠశాల ప్రస్తుతం శిథిలావస్థలు చేరుకొని కూల డానికి సిద్ధంగా ఉంది. దీంతో పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు ఈ పాఠశాలను ఆధునికీకరించాలని అనేకసార్లు మండల విద్యాధికారులకు, జిల్లా విద్యా అధికారులకు, స్థానిక మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. మూడు నెలలుగా అధికారుల చుట్టూ తిరుగుతున్న అభివద్ధి పనులు మాత్రం మొదలు కాలేదు. విద్యార్థులు వర్షం వస్తే చాలు అంగన్‌వాడీ సెంటర్‌కి వెళ్లడం, వర్షం కురవడం రోజున పాఠశాలలో ఉండటం జరుగుతుంది. దీనిపై స్థానిక విద్యా కమిటీ ఛైర్మన్ వివరణ కోరగా విద్యా అధికారుకు ప్రజాప్రతినిధులకు కొత్తకోట పాఠశాల పరిస్థితి వివరించామని అయినప్పటికీ ఎవరో స్పందిం చకపోవడంతో సమస్య పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన భవనం మంజూరు చేయాలని విద్యార్థులు ప్రజలు కోరుతున్నారు.

హెచ్ఎం వివరణ

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నౌషాద్‌ను వివరణ కోరగా నాడు-నేడులో అనేక పాఠశాలలో అభివృద్ధి చెందాయన్నారు. అయితే అప్పట్లో పనిచేసిన ఉపాధ్యాయులు దీనిపై దృష్టి పెట్టకపోవడం వల్ల

శిథిలావస్థలో ఉన్న కొత్తకోట ప్రభుత్వ పాఠశాల

కొత్తకోటకు నూతన భవనం మంజూరు కాలేదన్నారు. తాము జూలై నెలలో వచ్చామని ప్రస్తుతం ఉన్న పరిస్థితిని మండల విద్యాధికారికి జిల్లా విద్యాధికారులకు తెలియజేశామని వివరించారు. వర్షం వస్తే విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదని ఆయన వివరించారు.

పెచ్చులూడిపోతున్న శ్లాబ్

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

ప్రజాశక్తి - కాకినాడ

ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక డిజిటల్ తరగతులు నిర్వహించారు. బుధవారం పిఆర్ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిఐ ఎన్.రమేష్ ట్రాఫిక్ రూల్స్, హెల్మెట్ వాడకం, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, కుటుంబ సభ్యులకు ఈ విషయాన్ని తెలియజేయాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదాలపై హెచ్చరించారు. జీబ్రా లైన్ లేని ప్రదేశాల్లో రోడ్డు దాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఉపయోగాలను వివరించారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణించరాదనీ, డ్రైవర్ పక్కన లేదా వెనుక భాగంలో కూర్చోరాదని విద్యార్థినులకు సూచించారు. ఈ

మండలంలో భారీ వర్షం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలో బుధవారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపిలేని వర్షం కురిసింది. దీంతో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. పంట పొలాల్లోకి వర్షపు నీరు భారీగా చేరింది.

రావులపాలెం డిప్యూటీ ఎంపిడిఒగా వీరేష్

ప్రజాశక్తి - రావులపాలెం

రావులపాలెం నూతన డిప్యూటీ ఎంపిడిఒగా వివిఎన్.వీరేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన తాళ్లరేవు మండల సీనియర్ అసిస్టెంట్‌గా బాధ్య తలు నిర్వర్తించి ఉద్యోగోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈసందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రావులపాలెం మండల పరిధిలో అన్ని గ్రామ పంచాయతీలపై అవగా హన కలిగించుకుని ఆయా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణతో పాటు తాగు నీరు, వీధిలైట్లు వంటి మౌలిక సదుపాయాలు సక్రమంగా జరిగేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డిప్యూటీ ఎంపిడిఒను ఎఒ మంగతాయారు, మండల పరిషత్ సిబ్బం ది, పంచాయతీ కార్యదర్శులు కలిసి అభినందనలు తెలిపారు.

బాధ్యతలు స్వీకరించిన వీరేష్

ముమ్మిడివరం డిప్యూటీ ఎంపిడిఒగా బ్రహ్మానందం

ముమ్మిడివరం: ముమ్మిడివరం డిప్యూటీ ఎంపిడిఒగా పివిఎస్ఆర్.బ్రహ్మానందం ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం బాధ్యతలు చేపట్టారు. బ్రహ్మానందం ఇప్పటి వరకు కరప మండలం యండమూరు గ్రామ పంచాయతీ నందు గ్రేడ్-1 సెక్రటరీగా పని చేసి ఉద్యోన్నతిపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన ఆయనకు ఎంపిపి కోలా గంగా భవాని మర్యాద పూర్వకంగా కలిసి బొకే ఇచ్చారు. బ్రహ్మానందానికి కార్యాలయ సిబ్బ ంది, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు.

రవికుమార్ దీక్షకు పలువురి సంఘీభావం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

నిరుపయోగంగా ఉన్న ఆర్‌టిసి బస్టాండ్ ను వెంటనే పునరుద్ధరించి, బస్సులను నడపాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి చికురుమిల్లి రవికుమార్ రిలే దీక్షకు పలువురు సంఘీభావం తెలిపారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక సమైఖ్యాంధ్ర శిబిరం వద్ద రవి కుమార్ చేస్తున్న రిలే దీక్ష బుధవారం 12 రోజుకు చేరుకుంది. ఈ దీక్షకు సిపిఎం, బిఎస్‌పి పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రవి కుమార్ మాట్లాడుతూ ఆర్టిసి అధికారుల నిర్లక్ష్యంతో ఐదు యేళ్లుగా బస్ స్టాండ్‌కు బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు రోడ్డు పై ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ బస్సుల కోసం రోడ్డు పక్కన నిరీక్షించాల్సిన పరిస్థితులలో, ప్రజా ప్రయోజనార్థం రిలే నిరాహార దీక్ష చేస్తున్నా అధికారులలో చలనం లేకపోవడాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి నిరుపయోగంగా ఉన్న ఆర్‌టిసి బస్టాండ్‌కు బస్సులు రాకపోకలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రవికుమార్‌కు సంఘీభావంగా పిడిఎస్‌యు నాయకుడు తిరుపతిరావు, పివిఎస్ఎన్.మూర్తి, గొడి సత్యనారాయణ,బాలరాజు, జి.రమణ, సాగర్, కన్నిడి వెంకటరమణ తదితరులు సంఘీభావం తెలిపారు.

చందన మోహనరావు మృతి తీరని లోటు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

వ్యాపారవేత్త, విద్యా దాత చందన మోహనరావు మరణం తీరని లోటని పలువురు వక్తలు అన్నారు. ఈ మేరకు బుధవారం బండారులంకలో దేవాంగ సంక్షేమం సంఘం అధ్యక్షులు బల్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు మాట్లాడుతూ చందనమోహనరావు పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు కృషి చేసి ఆర్థికంగా ఆదుకొన్నారని, వస్త్రవ్యాపారం లో అనేక మందికి ఉపాధి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం, చింతా శంకర మూర్తి, పిచ్చిక శ్యామ్, మాడ మాధవి, కొండా శ్రీనివాసరావు, బల్ల చక్రవర్తి, ఆశపు చిన్ని, చింతపట్ల సత్యనారాయణ, లింగమూర్తి, జాన గణేష్, మావురి శివ,దేవాంగ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నిహారిక కు రూ. లక్ష చెక్కు అందజేస్తున్న మంత్రి సుభాష్

కిక్ బాక్సింగ్ క్రీడాకారిణికి రూ. లక్ష సాయం

ప్రజాశక్తి - రామచంద్రపురం

పట్టణానికి చెందిన కిక్ బాక్సింగ్ క్రీడాకారిణి కారుమూరి నిహారికకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ రూ.1 లక్ష సాయం అందజేశారు. నిహారిక 8 వ తరగతి చదువుతూ కిక్ బాక్సింగ్‌లో ఇంటర్నేషనల్ స్థాయిలో పాల్గొని రెండు గోల్డ్ మెడల్స్ సాధించింది. బుధవారం లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్ర మంలో రూ.లక్ష చెక్కును మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందించారు. గతంలో నిహారికకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ రూ.30 వేలు సహాయం అందించి ప్రోత్సహించారు. భవిష్యత్తులో జరిగే కామన్వెల్త్ పోటీల్లో భారతదేశానికి గోల్డ్ మెడల్ సాధించాలని ఆకాంక్షించారు. ఈనెల 28 నుంచి నవంబర్ 3 వరకు అరుణాచల్ ప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీల్లో కూడా నిహారిక గోల్డ్ మెడల్ సాధించాలని మంత్రి సుభాష్ అభిలాషించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

బాల బాలాజీ స్వామికి వెండి చామరం సమర్పణ

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామికి కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన కుకునూరి వీర వెంకట సత్యనారాయణ అతని కుమారుడు దీపు బుధవారం వెండి చామరం అందజేశారు. కార్తీక మాసం సందర్భంగా 107 గ్రాముల వెండితో చేయించిన చామరం ఆలయ ఉద్యోగి సత్యమూర్తికి అందించారు దీని విలువ రూ.32 వేలు ఉంటుందని తెలిపారు. దాతను ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణ రాజు అభినందించారు. దాతకు అర్చకులు వేద ఆశీర్వాదం, స్వామి వారి చిత్రపటం ప్రసాదం అందజేశారు

వెండి చామరం అందిస్తున్న దాత దీపు

అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కంటైనర్

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని ఆర్‌అండ్‌బి రహదారిపై మండపేట వెళుతున్న ఒక కంటైనర్ వాహనం అదుపు తప్పి స్థానిక రాజుగారి దివాణం ఎదురుగా ఉన్న చెట్టును ఢీకొన్న ఘటన బుధవారం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో ఒక భారీ వృక్షం నేల కూలగా ఎటువంటి ప్రాణహాని లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. స్థానికులు చూస్తుండగా అకస్మాత్తుగా జరిగిన ఈ సంఘటనకు వారు భయ భ్రాంతులకు గురయ్యారు. ఘటనపై స్థానిక ఎస్ఐ జి.నరేష్ ఘటనాస్థలాన్ని పరిశీలించి జెసిబి సాయంతో పరిస్థితిని క్రమబద్ధీకరించారు.

నేల కూలిన భారీ వృక్షం

'అవన్నీ అభూత కల్పనలే'

ప్రజాశక్తి - అమలాపురం

అమలాపురంలో ఒక హోటల్‌లో బిర్యానీలో మండ్రకప్ప, తేలు అంటూ కొంతమంది అభూత కల్పనలు సృష్టించి వ్యాపార నిర్వహణలకు నష్టం కలిగిస్తున్నారని పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్యవరప్రసాద్ అన్నారు. స్థానిక కోకాస్ లాడ్జిలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. వర పసాద్ మాట్లాడుతూ ఇటీవల ఒక యువకుడు బిర్యానీ తిని మృతి చెందాడని ఒక అవాస్తవమైన వార్త సోషల్ మీడియాలోని వైరల్ అయిందన్నారు. బిర్యానీలో వచ్చింది మండ్రకప్ప, తేలు, వంటివి కాదని వీడియో కూడా వాస్తవం కాదన్నారు. చనిపోయిన వ్యక్తి బిర్యానీ తిని మృతి చెందలేదని, బ్లెడ్ క్లాట్ అవడం వలన హార్ట్ స్ట్రోక్‌తో మృతి చెందాడన్నారు. మృతుడి తండ్రి , బంధువులు అలాగే వైద్యులు కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించారన్నారు. గత మూడు నెలలుగా అతని ప్రయివేటు ఆసుపత్రిలో వైద్యం పొందాడన్నారు. సోషల్ మీడియాలో ఏదైనా వార్త వస్తే అది నిజమా, కాదా అని నిర్ధారించుకుని షేర్ చేయాలని ఆయన సోషల్ మీడియా యాక్టివిష్టులకు విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై ఫుడ్ సేఫ్టీ అధికారులకు కూడా ఫిర్యాదు చేయలే దన్నారు. ఇటువంటి వార్తల పట్ల ప్రజలు అర్థం చేసుకుని హోటల్ వ్యాపారులు నష్ట పోకుండా చూడాలని అన్నారు. మృతుడి తండ్రి గంగాధర్ తన కుమారుడు అనారోగ్యం కారణం వల్లనే చని పోయాడని, తల్లిదండ్రులు చెబుతున్నా అది పట్టించుకోకుండా పదే పదే సోషల్ మీడియా లో ప్రచారం చేయడం భావ్యం కాదని ఛాంబర్ అధ్యక్షులు సత్తిబాబు అన్నారు. సమావేశం లో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు కొమ్మూరి వెంకటా చలప్రసాద్, ఛాంబర్ సలహాదారులు నల్లా పవన్ కుమార్, హోటల్స్ అసో సియేషన్ సెక్రటరీ కోకా రాంబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నల్లా విష్ణు మూర్తి (విష్ణు శ్రీ రెస్టారెంట్) తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

ఇంటి నాగలక్ష్మి, W/o. సత్యనారాయణ మూర్తి, డోర్ నెం. 6-21, వెలగతోడు, తూర్పుగోదావరి జిల్లాలో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ దస్తావేజు నెం. **10089/1984, Dt. 03-12-1984,** రాజమండ్రి సబ్ రిజిష్టర్ వారి ఆఫీస్‌లో రిజిష్టర్ కాబడిన దస్తావేజు **ది. 18-10-2025వ తేదీన** నేను ప్రకాష్‌నగర్ రౌండ్ పార్కు వద్ద కలర్ జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా ప్రకాష్‌నగర్ రౌండ్ పార్కు వద్ద పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది ఫోన్ నెంబరుకు తెలియపర్చ వలసిందిగా కోరుచున్నాను.

ఇంటి నాగలక్ష్మి
సెల్: 9553298333

In the Court of the III Additional Senior Civil Judge at Kakinada
H.M.O.P. No. 102/2025

Between:
Smt. Anasuri (Kopparthi) Manikyamba ***...Petitioner***
AND
Anasuri Mani Kumar ***...Respondent***

To:
Anasuri Mani Kumar, S/o. Ganga Raju, Hindu, aged 26 years, Business, R/o. Nakkala Y.Savaram, Peddapurapadu Village, Karapa Mandal, Kakinada District.

పై నెంబరు కేసులో పిటీషనరు తన భర్త అయిన మీపై విడాకులు కోరుతూ పిటీషను దాఖలు చేసియున్నారు. సదరు కేసులో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 12-11-2025 తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేని ఎడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పితాని శ్రీనివాసరావు, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9440614459

NOTICE UNDER SECTION 13(1) (a) & (b) of HINDU MARRIAGE ACT IN THE HONOURABLE COURT OF SENIOR CIVIL JUDGE AT NARASIPATNAM
H.M.O.P. No 14/2025

Between:
Peddireddi Karuna ...Petitioner
And:
Peddireddi Ramu ...Respondent
To
Peddireddi Ramu S/o Veerraju, aged 35 years, Hindu, Mason, Residing at Yeditha village, Mandapeta Mandal, Konaseema Ambedkar District.

NOTICE TO RESPONDENT

Please take notice that the above H.M.O.P petition filed the petitioner seeking for decree of divorce by dissolving the marriage between petitioner and you 01.05.2014 at Aryapuram, Rajahmundry (T), East Godavari District and for such other relief or reliefs and the notices of this court was not served so you are hereby directed to appear before the court may approach this court in person or through an Advocate and file necessary Proof of your claim on **14.11.2025 at 10.30 A.M,** failing which the matter will be decided as exparte.

(By Order of the Court)
R.B.NAIDU
Narsipatnam. Advocate,
Date: 21.10.2025. Narsipatnam

IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KAKINADA
I.A.No.436/2022, FDP.No.7/2021, OS.No.66/1999

Between:-
Jyothula Achayamma @ Buli Ammayi (Died)and Other's **...Petitioners/Plaintiffs**
And
Togaru Tulasamma and Other's **...Respondents/Defendents**

To.
Respondent-6
Togaru Devi, D/o. Late Togaru Somayya @ Krishna, Vemulavada, Karapa Mandal (Legal Representative of 2nd Respondent)

పై నెంబరు ఫైనల్ డిక్రి పిటిషన్ లో మీరు 6వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారిద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.05-11-2025** వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగాగాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల ఫైనల్ డిక్రి పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వింజమూరి వెంకట్రావు
అడ్వకేట్, కాకినాడ
సెల్.9866550610

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా మరియు సెషన్సు జడ్జి వారి కోర్టు, కాకినాడ
O.P. No. 233/2022
I.A. No. 1119/2025
I.A. No. 1120/2025

Between:
నేలపాటి వర్షిత **-పిటీషనర్**
మరియు
నేలపాటి రవికుమార్ **-రెస్పాండెంట్**

To:
నేలపాటి రవికుమార్, S/o. late జయరాజ్, డోర్ నెం. 24-8-130/11, కచేరిపేట, అంబేద్కర్ కాలనీ, కాకినాడ-1, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా.

పై నెంబరు కేసులో పిటీషనరు తన భార్య అయిన మీపై విడాకులు కోరుతూ పిటీషను దాఖలా చేసియున్నారు. సదరు కేసులో శ్రీ కోర్టు వారి ద్వారా మీకు సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 29-10-2025వ తేదీన వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కడియాల వి.వి.యస్.యన్.మూర్తి
ఎ.భవాని, బి.రాంబాబు
కె.హిమబిందు, అడ్వకేట్లు
కాకినాడ, సెల్: 9949394515

In the Court of the V Additional Junior Civil Judge, Kakinada
O.S. No. 222/2025

Between:
Chukka Lovaraju ***...Plaintiff***
AND
Vemagiri Nookaratnam & Others ***...Defendants***

To: ***Defendants:***
1) Vemagiri Nookaratnam, W/o. (late) Baburao, House wife, SC Peta, 4th Street, Last Building, Kothuru Colony, V.K.Rayapuram, Samalkota Mandal.
2) Vemagiri Srilakshmi, D/o. (late) Baburao, SC Peta, 4th Street, Last Building, Kothuru Colony, V.K. Rayapuram, Samalkota Mandal.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 06-11-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
యనమల రామం
అడ్వకేట్, సర్పవరం జంక్షన్
కాకినాడ, సెల్: 9849083925

In the Court of the III Additional District Judge at Kakinada
F.D.P. No. 4/2025 in O.S. No. 81/2013

Between:
Kanduri Durga Suryakala & Others ***...Petitioners/ Plaintiffs***
AND
Kanduri Venkata Satya Siva Subrahmanya Surya Sriram and Others ***...Respondents/ Defendants***

To:
R-1: Kanduri Venkata Satya Siva Subrahmanya Surya Sriram, S/o. Sarveswara Rao, R/o. Plot No.104, Vanasthalipuram, Hyderabad.
R-2: Kanduri Ramalakshman, S/o. Sarveswara Rao, R/o. Plot No. 107, Siva Sai Flora, Dilsuuk Nagar, Hyderabad.
R-3: Jalumuri Venkata Subba Rao Suraj, S/o. Soma Raju, R/o. D.No. 35-2-42, Penkey vari Street, Kakinada.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటీషన్‌లో 1 టు 3 రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 28-10-2025వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని యెడల పై ఫైనల్ డిక్రీ పిటీషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వింజమూరి వెంకట్రావు, అడ్వకేట్,
కాకినాడ, సెల్: 9866550610